



జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న మంత్రి వంగలపూడి అనిత, కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ ఎం.దీపిక, జేసీ జాహ్నవి, తదితరులు

అన్ని వర్గాల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయం

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు



- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయం
- మంత్రి వంగలపూడి అనిత
- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం
- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రసంగిస్తున్న మంత్రి అనిత

అనకాపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి):
అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని, రాష్ట్రంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజల సర్వతోముఖాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అనకాపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో గురువారం ఉదయం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం త్రివర్ణ పతాకానికి కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ ఎం.దీపికతో కలిసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా పోలీసు బ్యాండ్ బృందం జాతీయ గీతాన్ని ఆలపించారు. జాతీయ జెండా రంగులతో ఉన్న బెలూన్లను మంత్రి, కలెక్టర్, ఎస్పీ గాలిలోకి ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాన్ని జరుపుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. దేశ స్వాతంత్ర్య సాధనలో కృషి చేసిన మహానుభావుల త్యాగాలు వృథా కాకుండా ప్రతి ఒక్కరూ దేశ, రాష్ట్ర అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో జిల్లాకు చెందిన 391 మంది సమరయోధులు జైలుకు వెళ్లారని, అందులో గొంప గ్రామం నుంచి భూపతిరాజు సత్యనారాయణరాజు 1941లో సత్యాగ్రహ దీక్షలో పాల్గొని ఏడాది పాటు బళ్లారి జైలులో ఉన్నారని తెలిపారు. 1930లో ఉప్పుసత్యాగ్రహంలో పోతవలస గ్రామం నుంచి టేకుమళ్ల సీతారామ స్వామి ఏడాది జైలులో ఉన్నారని గుర్తు చేశారు. జిల్లా సువిశాఖ తీర ప్రాంతంతో ఉందని, మైదాన, గిరిజన, పారిశ్రామిక ప్రాంతాలుగా అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు ప్రజలు, ముఖ్యంగా యువత బానిసలవుతున్నారన్నారు. బాధ్యతాయుతమైన పౌరులుగా అంతా కలిసి ఈ విపత్తు నుంచి విముక్తి పొంది ఆరోగ్యకరమైన భవిష్యత్తు నిర్మించేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లా అభివృద్ధిలో ఎప్పటికప్పుడు సహాయ సహకారాలను అందిస్తున్న అసెంబ్లీ స్పీకర్ సీహెచ్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యేలు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అదే విధంగా జిల్లా అభివృద్ధికి కలెక్టర్, ఇతర శాఖల అధికారులు, జిల్లా న్యాయాధికారులకు, శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడుతున్న ఎస్పీ, సిబ్బందికి పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.



యోగాసనం వేస్తున్న విద్యార్థిని



జాతీయ జెండా రంగుల నీళ్లను విరజిమ్ముతున్న అగ్నిమాపక సిబ్బంది



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో జిల్లాలోని 11 పాఠశాలలకు చెందిన విద్యార్థులు దేశభక్తి గీతాలకు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రదర్శనలను తిలకించిన మంత్రి అనిత, ఎంపీ రమేశ్, అధికారులు అభినందనలు తెలిపారు. కొక్కిరాపల్లికి చెందిన ఏపీ సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు ప్రథమ బహుమతి, ఎంజేపీఏపీ బీసీ రెసిడెన్షియల్ తానాం విద్యార్థుల ప్రదర్శనలకు ద్వితీయ, కశింకోట జడ్పీ బాలికల పాఠశాల విద్యార్థులకు తృతీయ బహుమతులను మంత్రి, ఎంపీ అందజేశారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 194 మంది అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం మంత్రి వంగలపూడి అనితకు కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ దీపిక, జేసీ జాహ్నవి శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఏఎస్పీ విజయభాస్కర్, డీఆర్వో వై.శ్రీనివాసరావు, ఆర్డీవో చిన్నికృష్ణ, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పద్మవ్యూహం

నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు వాహనాల రద్దీ

- రోజు రోజుకి జఠిలంగా మారుతున్న ట్రాఫిక్ సమస్య
- అసంపూర్తిగా రోడ్డు విస్తరణ పనులు
- వాహనచోదకులకు తప్పని అవస్థలు



మెయిన్ రోడ్డులో స్తంభించిన ట్రాఫిక్ (ఫైల్)

నర్సీపట్నం, ఆగస్టు 15:
పట్టణంలో ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారింది. అబీద్ సెంటర్ నుంచి పెదబొడ్డేపల్లి మదుం వరకు చేపట్టిన మెయిన్ రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి.

నర్సీపట్నం చుట్టుపక్కల మండలాల నుంచి జనం నిత్యం ఆటోలు, కార్లు, బైక్‌లపై రాక పోకలు సాగిస్తుంటారు. దీని వల్ల వాహనాల రద్దీ అధికమై మెయిన్ రోడ్డులో అడుగు తీసి అడుగు పెట్టలేని పరిస్థితి ఉంది. పార్కింగ్ స్థలాలు విడిచి పెట్టకుండా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపట్టడం వల్ల ఆయా షాపులకు వచ్చిన వినియోగదారులు ఆర్ అండ్ బీ రోడ్డులో వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. మెయిన్ రోడ్డులో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌కు సెల్లార్లు ఉన్నప్పటికీ పార్కింగ్ కోసం ఉపయోగించకుండా షాపులు నిర్మించి అద్దెకు ఇచ్చుకుంటున్నారు. ఆర్ అండ్ బీ రోడ్డును పార్కింగ్ స్థలాలుగా ఉపయోగిస్తున్నారు. దీంతో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా బైక్‌లు పార్కింగ్ చేసి ఉంచడంతో వాహనాల రాకపోకలకు ఆటంకంగా మారుతోంది. ఆంధ్రా బ్యాంక్ నుంచి శ్రీకన్య కూడలి వరకు ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం విద్యార్థులు స్కూళ్లు, కళాశాలలకు వెళ్లే సమయంలో, సాయంత్రం స్కూళ్లు విడిచి పెట్టే వేళలో ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంతంలోని మెయిన్ రోడ్డు కిక్కిరిసి పోతోంది. శ్రీకన్య కూడలి నుంచి అబీద్ సెంటర్ రావడానికి ట్రాఫిక్‌లో అరగంట సమయం పడుతోంది. అబీద్ సెంటర్ నుంచి పాత బస్టాండ్, ఐదు రోడ్ల కూడలి వరకు రోడ్డు ఇరుకుగా ఉండడంతో నడవడానికి కూడా జాగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తుని, కృష్ణాదేవిపేట వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు పాత బస్టాండ్‌లో ఆపి ... మిగతా 8వ పేజీలో



పాత బస్టాండ్ రోడ్డులో ట్రాఫిక్‌లో చిక్కుకున్న వాహనాలు (ఫైల్)

గోవాడ షుగర్స్‌లోనూ గందరగోళం!

ఈ ఏడాది క్రషింగ్ ప్రారంభంపై సందిగ్ధం



గోవాడ షుగర్ ఫ్యాక్టరీ

- సీజన్ సమీపిస్తున్నా కార్మికులను విధుల్లోకి తీసుకోని వైనం
- ఫీల్డు సిబ్బంది లేకపోవడంతో రైతులకు సమాచారం కరువు
- ఇప్పటికీ ప్రారంభం కాని ఫ్యాక్టరీలో ఓవర్ హాలింగ్ పనులు
- చెరకు రైతులకు ఇంకా అందని బకాయిలు
- ఎరువులు సరఫరా చేస్తారో లేదో తెలియని పరిస్థితి
- ఫ్యాక్టరీ యాజమాన్యం, కలెక్టర్ స్పందించాలని వేడుకోలు

చోడవరం, ఆగస్టు 15:
గోవాడ షుగర్ ఫ్యాక్టరీ భవితవ్యం గందరగోళంగా మారింది. మరో మూడు నెలల్లో క్రషింగ్ సీజన్ సమీపిస్తున్నప్పటికీ ఫ్యాక్టరీలో కార్మికులు విధుల్లో చేరకపోవడం, వ్యవసాయ ఫీల్డుసిబ్బంది సైతం రైతులకు అందుబాటులో లేకపోవడంతో ఈ ఏడాది సీజన్ ఉంటుందా?, లేదా? అనే అనుమానాలు క్షేత్రస్థాయిలో వ్యక్తమవుతున్నాయి. మరో వైపు చెరకు రైతుల్లో నమ్మకం పెంచడంతో పాటు ఫ్యాక్టరీకి చెరకును సరఫరా చేయించే ఫీల్డు సిబ్బంది విధుల్లో చేరకపోవడంతో ఫ్యాక్టరీ పరంగా రైతులకు ఎలాంటి సమాధానం ఇచ్చే నాథుడు లేకుండాపోయాడు. దీంతో ఈ ఏడాది ఫ్యాక్టరీలో అసలు క్రషింగ్ ప్రారంభమవుతుందా? అనే సందేహం ఇటు రైతాంగంలో, అటు కార్మికవర్గాల్లో కూడా వ్యక్తమవుతోంది.

ఈ ఏడాది రైతులకు ఎరువుల సరఫరా ఇప్పటికీ ప్రారంభం కాలేదు. ఏటా ఖరీఫ్ సీజన్ ముందు రైతులకు ఫ్యాక్టరీ ఎరువులు అందజేసేది. ఈ ఏడాది ఎరువులు ఇస్తారో? లేదో? తెలియని పరిస్థితి ఉంది. ఇక గత సీజన్‌కు సంబంధించిన బకాయిలు ఇప్పటికీ పూర్తిగా రైతులకు అందలేదు. గత ఏడాది చెరకు సరఫరా చేసిన రైతులకు టన్నుకు రూ.2,919 చొప్పున ఇవ్వవలసి ఉంది. ఇందులో టన్నుకు రూ.2,500 చొప్పున మాత్రమే రైతులకు పేమెంట్లు చేశారు. టన్నుకు బకాయి రూ.419 చొప్పున ఇంకా రూ.7.14 కోట్లు చెరకు రైతులకు ఇవ్వవలసి ఉంది. కాగా టన్నుకు రూ.2,500 చొప్పున పేమెంట్లు రైతులందరికీ క్లియర్ చేసినట్టు యాజమాన్యం ప్రకటించినప్పటికీ, ఇప్పటికీ చాలా మంది రైతులకు పేమెంట్లు అందలేదని వాపోతున్నారు. ఈ బకాయిలకు తోడు ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా కార్మికులు నెలల తరబడి విధులకు దూరంగా ఉండడంతో ఫ్యాక్టరీ పరిస్థితి దైవాధీనంగా మారింది.

చెరకు రైతులకు కరువైన సమాచారం

గతంలో క్రషింగ్ సీజన్ ముగిసిన తరువాత, ఒకటి లేదా రెండు నెలల్లోపే ఫీల్డు సిబ్బందిని కూడా విధుల్లోకి తీసుకునేవారు. అయితే ఈ ఏడాది మార్చిలోనే క్రషింగ్ ముగిసిపోయింది. సీజన్ ముగిసి ఐదు నెలలు కావస్తున్నా ఇప్పటికీ వ్యవసాయ సిబ్బందితో పాటు కార్మికులను విధుల్లోకి పిలువలేదు. కార్మికుల వేతనాల సమస్య పేరుతో యాజమాన్యం సిబ్బందిని రీకాల్ చేయకపోవడం వల్ల వ్యవసాయ సిబ్బంది గ్రామాల్లో తిరగడం మానేశారు. ఫలితంగా రైతులకు సమాచారం ఇచ్చే నాథుడు లేకుండాపోయాడు. కాటాల వద్ద గానీ, ఫీల్డులో గానీ వ్యవసాయ సిబ్బంది కనిపించకపోవడంతో ఎరువులు, బకాయిల చెల్లింపులు, ఇతరత్రా సమాచారం ఇచ్చేవారు కూడా లేకుండాపోయారు. స్థూలంగా చెప్పాలంటే రైతులకు, ఫ్యాక్టరీకి సంబంధాలు తెగిపోయిన పరిస్థితి ఉంది.

ఓవర్ హాలింగ్ పనులు ఎప్పుడో?

క్షేత్రస్థాయిలో రైతుల నుంచి చెరకు సరఫరా వచ్చినా, క్రషింగ్ ప్రారంభం కావాలంటే మాత్రం తప్పనిసరిగా ఫ్యాక్టరీలో ఓవర్ హాలింగ్ పనులు జరగాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీ ఐదు లక్షల టన్నులు ఆడినా, రెండు లక్షలు ఆడినా ఓవర్ హాలింగ్ పనులు మాత్రం తప్పనిసరిగా పూర్తి చేయాల్సిందే. సీజన్ ప్రారంభం కావడానికి మరో మూడు నెలలు మాత్రమే ఉంది. ఓవర్‌హాలింగ్ పనులు ప్రారంభం కావాలంటే అవసరమైన మెటీరియల్ సరఫరా ఉండాలి. ఇవన్నీ వచ్చి కార్మికులు పనులు ప్రారంభించడానికి మూడు నెలల సమయం చాలదు. అంటే ఓవర్‌హాలింగ్ పనులు ప్రారంభించడానికి కార్మికులను విధుల్లోకి తీసుకోవలసి ఉంది. కానీ ఫ్యాక్టరీ కార్మికులు సైతం ఇప్పటికీ ఫ్యాక్టరీ బయటే ఉన్నారు. దీంతో ఓవర్‌హాలింగ్ పనులు అసలు ప్రారంభం అవుతాయా?, సీజన్ ఉంటుందా? అనే సందేహాలకు కూడా సమాధానాలు కరువయ్యాయి. క్రషింగ్ సీజన్ దగ్గర పడుతున్నప్పటికీ యాజమాన్యం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం, కార్మికులను రీకాల్ చేయకపోవడాన్ని జనసేన నాయకులు తప్పుపడుతున్నారు. ఏటా 5 లక్షల టన్నులు ఆడే ఫ్యాక్టరీ ప్రస్తుతం లక్షా 50 వేల టన్నులు క్రషింగ్ చేయడమే గగనంగా మారిపోయే పరిస్థితికి చేరింది. గత ఏడాది లక్షా 71వేల టన్నులు ఆడిన గోవాడ, ఈ ఏడాది లక్ష టన్నులు ఆడితే గొప్ప అన్న చందంగా ఉంది. ఈ పరిస్థితుల్లో గోవాడ ఫ్యాక్టరీ చైర్మన్, కలెక్టర్ స్పందించి చెరకు రైతుల పేమెంట్ల చెల్లింపులతోపాటు రైతులకు ఎరువుల సరఫరా చేసి ఫ్యాక్టరీపై రైతులకు నమ్మకం పెంచాల్సిన అవసరం ఉంది. అలాగే కార్మికులను వెంటనే రీకాల్ చేసి ఫ్యాక్టరీని క్రషింగ్‌నకు సిద్ధం చేస్తే తప్ప రైతుల్లో నెలకొన్న సందేహాలు నివృత్తి అయ్యే అవకాశం కనిపించడం లేదు.

మార్కెట్లకు శ్రావణమాస శోభ

- వరలక్ష్మి వ్రతం సందర్భంగా రద్దీ



ఎలమంచిలి పట్టణంలో పండ్ల దుకాణం వద్ద రద్దీ

నర్సీపట్నం/ ఎలమంచిలి, ఆగస్టు 15:
శ్రావణమాసం వరలక్ష్మి దేవి వ్రతం సందర్భంగా పూజా సామగ్రి కొనుగోలుదారులతో నర్సీపట్నం మార్కెట్ కిటకిటలాడింది. శ్రావణమాసం రెండవ శుక్రవారాన్ని పురస్కరించుకుని గురువారం పండ్లు, పూలు, వస్త్ర, బంగారు దుకాణాలు రద్దీగా కనిపించాయి. అబీద్ సెంటర్‌లోని పూలు, పండ్ల దుకాణాలు కిక్కిరిశాయి. అయితే పూలు, పండ్ల ధరలు ఆకాశాన్నంటాయి. వరలక్ష్మి వ్రతం నేపథ్యంలో అధిక ధరకు విక్రయించారు. మెయిన్ రోడ్డులోని బంగారం, ఫ్యాన్సీ, వస్త్ర దుకాణాలు వద్ద కూడా రద్దీ కనిపించింది. ఎలమంచిలి మార్కెట్ రోడ్లన్నీ గురువారం వినియోగదారులతో రద్దీగా మారాయి. బంగారు, వస్త్ర, పండ్ల, పూలు దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు రద్దీ సాగింది. పూలు, పూజా సామగ్రిని కొనుగోలు చేసేందుకు వచ్చిన వారితో ప్రధాన రోడ్డు కిక్కిరిసింది.



నర్సీపట్నం అబీద్ సెంటర్‌లో ఇలా..

గ్రేహౌండ్స్ కానిస్టేబుల్‌కు అరుదైన గౌరవం

దేవరాపల్లి, ఆగస్టు 15:
ఏపీ గ్రేహౌండ్స్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న దేవరాపల్లికి చెందిన గొర్లె వెంకటరమణకు అరుదైన గౌరవం లభించింది. విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి అత్యంత ప్రతిభాపాటవాలు కనబరిచినందుకు వెంకటరమణకు ప్రెసిడెంట్ మెడల్ ఫర్ గేలంట్రీ పతకం దక్కింది. విజయవాడలోని పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఆయనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ పతకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఈ పతకం తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు.



గొర్లె వెంకటరమణను పతకంతో సత్కరిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు

ఘనంగా స్వాతంత్ర్య వేడుక


బెలూన్లు విడిచిపెడుతున్న మంత్రి అనిత, కలెక్టర్ విజయకృష్ణన్, దీపికా పటేల్


కార్యక్రమానికి హాజరైన ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ


దేశ నేతల వేషధారణలో చిన్నారులు


అనకాపల్లిలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఏర్పాటు చేసిన స్టాల్‌లో పంటల గురించి మంత్రి అనిత, ఎంపీ సీఎం రమేశ్, కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఎస్పీ దీపికాపటేల్ తదితరులకు వివరిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి మోహనరావు


స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన ఎన్‌సీసీ కేడెట్లు, విద్యార్థులు, విద్యార్థినులు


స్టాల్‌లో పదార్థాలు చూస్తున్న హోం మంత్రి అనిత


అనకాపల్లిలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో చిన్నారుల నృత్యాలు


పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న మంత్రి అనిత



స్వాతంత్ర్య వేడుకల్లో విద్యార్థినుల విన్యాసాలు


వేడుకల్లో వేదికను అలంకరించిన ఎంపీ, కలెక్టర్, మంత్రి, ఎస్పీ, ఎమ్మెల్యే

ఉత్తమ అధికారులకు పురస్కారాలు


రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నుంచి ఉత్తమ పోలీసు సేవా పురస్కారం అందుకున్న హెడ్ కానిస్టేబుల్ శశిభూషణరావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సు ఏడీ ఎస్. గోపాలరాజా, జిల్లా వ్యవసాయాధికారి బి. మోహనరావు, ఏపీఈపీడీసీఎల్, ఈఈ కె. రాజశేఖర్, సివిల్ సప్లయి, డీఎం పి.జయంతి, డీఆర్‌డీఏ పీడీ కె. శచీదేవి, డీఎఫ్‌వో జి. లక్ష్మణ్, డ్వామా పీడీ ఈ. సందీప్ (కుడి నుంచి ఎడమ వైపు)

తుమ్మపాల(అనకాపల్లి), ఆగస్టు 15 : అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో గురువారం నిర్వహించిన 78వ స్వాతంత్ర్య వేడుకల్లో పలువురు అధికారులు ప్రతిభా పురస్కారాలను అందుకున్నారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ ఎం.దీపిక చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందుకున్నారు.

అనకాపల్లి జిల్లా నుంచి ఎస్.గోపాలరాజా (సర్వే, ల్యాండ్ రికార్డ్సు ఏడీ), జీవీటీ జగదీష్ (ఏడీ, ఐసీ, డబ్ల్యూ డీపీటీజీఎస్‌సీ), బి.మోహనరావు (జిల్లా వ్యవసాయాధికారి), కె.రాజశేఖర్ (ఈపీడీసీఎల్, ఈఈ), కేవీఎల్ఎన్ మూర్తి (డీసీఎస్‌ఓ), పి. జయంతి (సివిల్ సప్లయి, డీఎం), జి. రామారావు (డిస్ట్రిక్ట్ ఇకోస్ అండ్ స్టేట్ ఆఫీసర్, జేడీ), ఎస్.మంజులావాణి (జీఎస్‌డబ్ల్యూఎస్, నోడల్ ఆఫీసర్), కె. శచీదేవి (డీఆర్‌డీఏ, పీడీ), ఎ. నాగలక్ష్మి (డీటీఆర్‌పీ, డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్), జి.లక్ష్మణ్ (డీఎఫ్‌వో), జి.ప్రభాకరరావు (డిస్ట్రిక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్), ఈ.సందీప్ (డ్వామా పీడీ), ఆర్. శిరీషా రాణి(డీపీవో)అవార్డులను అందుకున్నారు.

కలెక్టరేట్ నుంచి..

ఎ. శ్రీనివాసరావు (కలెక్టరేట్ ఏ సెక్షన్), వైఎస్‌వీవీ ప్రసాదరావు (ఓఎస్‌డీ, రీసర్వే), ఆర్. నరసింహమూర్తి (కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్), పి.లక్ష్మీదేవి (కలెక్టరేట్, కో-ఆర్డినేషన్ సెక్షన్), ఎ. వెంకటసాయి (సీసీటూ డీసీ), ఎంఎస్ అరుణ్‌కుమార్ (డీటీ ల్యాండ్ సెక్షన్), ఎం. వీరభద్రాచారి (డీటీ లీగల్ సెక్షన్), ఎ. రవిబాబు (డీటీ, కో-ఆర్డినేషన్ సెక్షన్), ఎం.జయశ్రీ (డీటీ, ల్యాండ్ సెక్షన్), పి. సత్యనారాయణ (డీటీ పీజీఆర్ఎస్ సెక్షన్)

పోలీస్ శాఖ నుంచి..

ఎస్.అప్పలరాజు (డీఎస్పీ, ఎస్‌డీపీవో, అనకాపల్లి), ఎల్.అప్పలనాయుడు (సీఐ,కొత్తకోట), వి.సత్యనారాయణ (ఎస్ఐ, అనకాపల్లి), డీడీ నాయుడు (పీసీ, చీడికాడ), డి.సంతోష్‌కుమార్ (పీసీ, రోలుగుంట), కె. చంద్రకళ (ఉమెన్ పీసీ, చోడవరం), కె. సుధాకర్ (ఎస్ఐ, నర్సీపట్నం), ఎం. ఉపేంద్ర (ఎస్ఐ, కృష్ణాదేవిపేట), బి.జోగారావు (ఎస్ఐ, పాయకరావుపేట), కె.వెంకటలక్ష్మి (ఉమెన్ పీసీ, గొలుగొండ), ఎస్. బాలసూర్యారావు (సీఐ, పరవాడ), ఎస్ఐ గఫూర్ (సీఐ, ఎలమంచిలి), పి.నాగేశ్వరరావు (డీఎస్పీ, డీఏఆర్, అనకాపల్లి), కె.కుమారస్వామి (సోషల్ మీడియా అండ్ సైబర్ సెల్ ఇన్‌స్పెక్టర్), డి. యమున (ఎస్ఐ, దిశ పోలీస్‌స్టేషన్, అనకాపల్లి), వి. శ్రీనివాసరావు (హెచ్‌సీ, అనకాపల్లి), కె. అనురాధ (ఉమెన్ పీసీ, అనకాపల్లి), బీటీ నాయుడు (అనకాపల్లి), ఎస్. సత్యనారాయణ (హెచ్‌సీ, అనకాపల్లి), వి. గోవిందరావు (హెచ్‌జీ, నక్కపల్లి), ఆర్.దమయంతి (ఉమెన్ హోంగార్డు, యూనిట్ హాస్పటల్), ఆర్. తిరమలేసుయాదవ్ (అనకాపల్లి)

రెవెన్యూ శాఖ నుంచి..

వి. శ్రీనివాసరావు (డీటీ, అనకాపల్లి), వై. శ్రీరామ్మూర్తి (డీటీ, అనకాపల్లి), ఎస్.సతీష్ (ఎంఆర్ఐ, దేవరాపల్లి), పి. చినఅప్పారావు (వీఆర్వో, అచ్యుతాపురం), బి. శ్రీనివాసరావు (వీఆర్వో, పరవాడ), వై. శ్యామ్‌కుమార్ (డీటీ, నర్సీపట్నం), డి. గోపి (వీఆర్వో, తిమ్మాపురం), టి. సత్తిరాజు(ఈ- డివిజనల్ మేనేజర్).

వ్యవసాయ శాఖ నుంచి..

వి. రవీంద్రనాథ్ (ఏడీ, చోడవరం), పి. విజేత (ఏఓ, అనకాపల్లి), జి. శ్రీనివాసరావు (డ్రైవర్, అనకాపల్లి), ఎం. బాలరాజు (ఏజీఆర్‌టీ, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్) ఎస్ఎస్ఎస్ నాయుడు (విలేజ్ అసిస్టెంట్, నర్సీపట్నం), డి. బాబ్జి (మెసెంజర్, అనకాపల్లి)

జెడ్‌జీఎన్ఎఫ్ -నేచ్యురల్ ఫార్మింగ్..

అద్దెపల్లి చినబ్బాయి (డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్)

ఏపీఈపీడీసీఎల్..

ఎన్.సురేష్ (ఈఈ, లంకెలపాలెం), ఇ.కృష్ణ (ఏఈ, నక్కపల్లి), ఎన్.వెంకటరావు (ఏఈ, చీడికాడ), కె. వేణుగోపాలరావు (జేఈ, అనకాపల్లి), పి. బాబురావు, (లైన్‌మన్, శంకరం), జీఎస్ ప్రకాశరావు (అసిస్టెంట్ లైన్‌మన్,అనకాపల్లి), వేగి గోవింద్ (జెఎల్ఎం, రాంబిల్లి).

పశుసంవర్ధక శాఖ..

డాక్టర్ డబ్ల్యు రాంబాబు (ఏడీ, నర్సీపట్నం), డాక్టర్ సీహెచ్. గణేష్ (అసిస్టెంట్ సర్జన్, చోడవరం)

ఏపీఎస్‌డబ్ల్యుఆర్ఈఐ సొసైటీ..

జి. గ్రేస్(ప్రిన్సిపాల్,అంబేడ్కర్ గురుకులం తాళ్లపాలెం)

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, అనకాపల్లి

ఎం. ప్రసన్నకుమార్ (స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్)

ఏపీఎస్ ఆర్టీసీ..

పీవీ నరసింహరావు (డీఈఈ, అనకాపల్లి), వి. త్రిమూర్తులు (సెక్యూరిటీ సబ్ ఇన్‌స్పెక్టర్, అనకాపల్లి).

డీఆర్‌డీఏ కార్యాలయం..

పి. వెంకటరమణ (డీపీఎం), పీఎస్ఎస్ఆర్‌జీ ఆదినారాయణ (డ్రైవర్), ఏఎం రాజేశ్వరి (ఏరియా కో-ఆర్డినేటర్), ఎం. చినతల్లి (ఏపీఎం), వి. నూకరాజు (సీసీ), కె. గణపతి (సీసీ).

డిప్యూటీ కేన్ కమిషనర్..

పి. సూరిఅప్పారావు (జూనియర్ అసిస్టెంట్)

డ్వామా..

డి.ఎరకయ్య (ఏపీవో, మునగపాక), ఆర్.శ్రీనివాసరావు (కంప్యూటర్ ఆపరేటర్, అనకాపల్లి), సతీష్ (ఇంజినీరింగ్ కన్సల్టెంట్, బుచ్చియ్యపేట), కె. క్రాంతికుమార్ (టెక్నికల్ అసిస్టెంట్, నక్కపల్లి), డి.శ్రీనివాసరావు (కంప్యూటర్ ఆపరేటర్, ఎస్.రాయవరం), జి.లోవలక్ష్మి (ఫీల్డ్ అసిస్టెంట్).

ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్..

డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు (డీసీహెచ్ఎస్, అనకాపల్లి), డాక్టర్ వి. మహేశ్వరరావు (సివిల్ సర్జన్, అనకాపల్లి), సీహెచ్. లత (స్టాఫ్‌నర్సు, అనకాపల్లి), డాక్టర్ జి. లత (సివిల్ అసిస్టెంట్ సర్జన్, నర్సీపట్నం), కె. రవికిరణ్ (సివిల్ అసిస్టెంట్ సర్జన్, నక్కపల్లి),

ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్..

జి. రమాదేవి (అసిస్టెంట్ డైరెక్టర్ , అనకాపల్లి),

ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్..

జి. పద్మలత (సీనియర్ అసిస్టెంట్, నర్సీపట్నం)

హయ్యర్ ఎడ్యుకేషన్....

డాక్టర్ వై. పోలిరెడ్డి, లెక్చరర్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, ఎలమంచిలి.

అగ్నిమాపక శాఖ..

డి.రాంబాబు (స్టేషన్ ఫైర్‌ఆఫీసర్, ఎలమంచిలి), ఎస్. భోగేశ్వరరావు (లీడింగ్ ఫైర్‌మన్, మాడుగుల), కె. రమేష్‌బాబు (ఫైర్‌మన్, నర్సీపట్నం).

మత్స్యశాఖ..

పి. నాగమణి (ఫిషర్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, నర్సీపట్నం)

అటవీ శాఖ..

చంద్రశేఖర్ (ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్), పీవీ రవివర్మ (ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, చోడవరం),

పీడీ హౌసింగ్....

పీవీఎస్ఎన్ఆర్ ప్రసాద్ (డీవైఈఈ, చోడవరం), జీసీహెచ్ మల్లునాయుడు, (ఏఈ, సబ్బవరం)

పంచాయతీరాజ్ డిపార్టుమెంట్..

ఎంవీఎస్ లోవరాజు (పంచాయతీ కార్యదర్శి, బుచ్చియ్యపేట), జీవీఎల్ నరసింహరావు (డీపీఎం, అనకాపల్లి)

పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ డిపార్టుమెంట్..

జీఎస్ఎస్ ప్రసాద్ (ఎస్‌డీ, చోడవరం)

రహదారులు, భవనాల శాఖ..

ఎం. నాగమోహనరావు (ఈఈ, నర్సీపట్నం), కె.గణేశ్వరరావు (ఏఈఈ, పాయకరావుపేట), జె. కొండలరావు (గ్యాంగ్ మజ్దూర్, అనకాపల్లి).

ఏపీఐఐసీ అచ్యుతాపురం జోన్..

డి. వరశ్రీనుబాబు (డిప్యూటీ జీఎం, ఏపీఐఐసీ, అనకాపల్లి జోన్)

సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్..

పి. నిర్మల (హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, కశింకోట)

సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సు...

కె. ఈశ్వరదొర (ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, అనకాపల్లి), ఎం. వెంకన్న (డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, అనకాపల్లి), వి. రామారావు (సర్వేయర్, ఎలమంచిలి), మహ్మద్ వజిహుద్దీన్ (విలేజ్ సర్వేయర్, చౌడువాడ), ఎంఎంకె నాగేశ్వరరావు (చైన్‌మెన్, అనకాపల్లి), ట్రెజరీ అండ్ అకౌంట్స్ ఎం. బాల జయకుమార్ (ఎస్‌టీవో, అనకాపల్లి), జి. సూర్యప్రసాద్ (సీనియర్ అసిస్టెంట్, అనకాపల్లి)

ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్..

పి.శివరామగోపాల్ (ఎంవీ ఇన్‌స్పెక్టర్, అనకాపల్లి), ఎస్‌వీఆర్ మూర్తి (అసిస్టెంట్ ఎంవీ ఇన్‌స్పెక్టర్)

ఇరిగేషన్ డిపార్టుమెంట్..

భార్గవ్ కుమార్ (ఏఈఈ, చోడవరం), ఎ. స్వామినాయుడు (ఏఈఈ, నర్సీపట్నం)

ఉమెన్, చైల్డ్ వెల్ఫేర్ డిపార్టుమెంట్..

సీహెచ్. శ్రీదేవి, (సీడీపీవో,వి.మాడుగుల), ఎం. రూన్సీరాణి (సూపర్‌వైజర్, అనకాపల్లి), ఎం.లక్ష్మి (ఏడబ్ల్యూహెచ్, ఎలమంచిలి), కె. లక్ష్మణరావు (ఆఫీస్ సబార్డినేట్, అనకాపల్లి), ఆర్. సత్యవతి (ఏడబ్ల్యూడబ్ల్యూ, గొలుగొండ), ఎడ్ల హారిక (పీఎస్, వెంకుపాలెం), టి. రమేష్ (కోటవురట్ల), ఎస్.కె.బీబీ వర్మ(విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, చీడికాడ).

జిల్లా పరిషత్ :విశాఖ..

కె. స్వప్న (ఎంపీడీవో, పాయకరావుపేట), పీవీవీ మోహన్‌కుమార్ (ఎంపీడీవో , అనకాపల్లి).

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

అనకాపల్లి టౌన్, ఆగస్టు 15: స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో గురువారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పాఠశాలలకు చెందిన 11 విద్యార్థుల బృందాలు పాల్గొన్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో కొక్కిరాపల్లి ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ప్రథమ బహుమతిని, పరవాడ మండలం తానాం ఎంజేపీఏపీ బీసీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ బహుమతిని, కశింకోట జడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తృతీయ బహుమతిని దక్కించుకున్నారు. వీరికి ముఖ్యఅతిథి హోం మంత్రి వంగలపూడి అనితతోపాటు ఎంపీ సీఎం రమేశ్ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ ఎం. దీపిక, జాయింట్ కలెక్టర్ జాహ్నవి పాల్గొన్నారు.


మొదటి బహుమతి అందుకుంటున్న ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ కొక్కిరాపల్లి విద్యార్థినులు

ఆకట్టుకున్న స్టాల్స్..

స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. స్టాల్స్‌ను హోం మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ సీఎం రమేశ్, కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ ఎం. దీపిక, జేసీ జాహ్నవిలు సందర్శించారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ సమగ్రశిక్ష అభియాన్, జీవీఎంసీ మెప్మా, అటవీశాఖ, ఉద్యానవనశాఖ , ఏపీఎంఐపీ, ఎస్సీ, బీసీ కార్పొరేషన్లు, మత్స్యశాఖ, పశుసంవర్ధకశాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇదిలా ఉండగా అగ్నిమాపక శాఖ అధికారులు ఫైర్ ఇంజిన్ల ద్వారా త్రివర్ణ పతాకం రంగులో చేసిన విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి.


మూడవ బహుమతి అందుకుంటున్న కశింకోట జడ్పీ హైస్కూల్ విద్యార్థినులు


రెండవ బహుమతి అందుకుంటున్న తానాం బీసీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినులు

వయో వృద్ధులకు సత్కారాలు

అనకాపల్లి టౌన్, ఆగస్టు 15 : స్థానిక గవరపాలెం దిబ్బవీధి సీతారామ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో 70 ఏళ్లు పైబడిన పది మంది వృద్ధ మహిళలను నిర్వాహకులు గురువారం ఘనంగా సత్కరించారు. స్వాతంత్ర దినోత్సవాల్లో భాగంగా పది మందిని ఆలయ ఛైర్మన్ దాడి భాస్కరరావు, ఆలయ సేవాదళ్ సభ్యులు సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీధి పెద్దలు దొడ్డి వెంకట సత్యనారాయణ, మద్దాల కృష్ణారావు, సూరిశెట్టి జగ్గారావు, కాండ్రేగుల అప్పారావు, కొణతాల వాసు, యల్లపు గోవింద పాల్గొన్నారు.

చికెన్ ధరలు	
బ్యాగ్	రూ.లలో
రైతు ధర	80.00
లైవ్ ధర	100.00
విత్ స్కిన్	170.00
స్కిన్ లెస్	180.00

కోడి గుడ్లు (నెక్)	
వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	490
విజయనగరం	494
శ్రీకాకుళం	494

గ్రామ స్వరాజ్యం కూటమి పాలనతోనే సాధ్యం

▸▸ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత

నక్కపల్లి, ఆగస్టు 15 : బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కూటమి పాలనలోనే సాధ్యమని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. గురువారం తన స్వగృహం వద్ద ఆమె జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ విజన్ ఉన్న నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఈ రాష్టానికి ఒక వరమన్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అలాగే మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పిల్లలకు స్వీట్స్ పంపిణీ చేశారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం ఆవరణలో తహసీల్దారు అంబేడ్కర్, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ విజయ్‌కుమార్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ శ్రీనివాస్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ సీతారామరాజు, ఈఓ పీఆర్డీ బి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


జెండా వందనం చేస్తున్న హోం మంత్రి వి.అనిత

సమరయోధుల ఆశయ సాధనకు పాటుపడాలి

» ఎంపీ సీఎం రమేశ్

అనకాపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ పిలుపునిచ్చారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తన క్యాంపు కార్యాలయంలో ఆయన కూటమి నాయకులతో కలిసి జాతీయ పతావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాటాలు సాగించిన త్యాగమూర్తుల సేవలను మరవరాదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారంపూడి పరమేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు హాజరయ్యారు.


జెండాకు వందనం చేస్తున్న సీఎం రమేశ్


పతావిష్కరణ చేస్తున్న కలెక్టరు విజయకృష్ణన్

జిల్లా కార్యాలయాల్లో మువ్వెన్నెల జెండా రెపరెపలు

అనకాపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో కలెక్టరు విజయకృష్ణన్ త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. ఉద్యోగులకు, చిన్నారులకు మిఠాయిలు పంచారు. అనకాపల్లిలో ఎస్పీ క్యాంపు కార్యాలయంలోని ఎస్పీ ఎంపీ దీపిక జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లాలో విద్యా, వైద్య, వ్యవసాయ, రవాణా శాఖల కార్యాలయాలతోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల ముఖ్య అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు.


జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ దీపిక తదితరులు

వాడవాడలా మువ్వెన్నెల జెండా రెపరెపలు



అనకాపల్లి జనసేన కార్యాలయంలో జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ


అనకాపల్లి టీడీపీ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న నాయకులు


పరవాడ: గౌరవ వందనం స్వీకరిస్తున్న సింహాద్రి సీజీఎం సంజయ్‌కుమార్ సిన్హా

అనకాపల్లి టౌన్, ఆగస్టు 15 : పట్టణంలో వాడవాడలా 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని గురువారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో కమిషనర్ అయ్యప్పనాయుడు మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. న్యాయమూర్తుల సముదాయంలో జిల్లా జడ్జి శ్రీవిద్య జాతీయజెండాను ఎగురవేసి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు రమేష్, విజయలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంజేవీఎస్ కుమార్, దుర్గారావు, రోజా తదితరులు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఏవో చంద్రశేఖర్, ఎన్టీఆర్ వైద్యాలయంలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, స్థానిక వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో ఏడీఆర్ డాక్టర్ సీహెచ్. ముకుందరావు, పీటీడీ డిపో ఆవరణలో డీపీటీవో కె. పద్మావతి, రైల్వే స్టేషన్‌లో సూపరింటెండెంట్ సచ్చినివాస్, పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సీఐ శంకరరావు, పట్టణంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేసి మిఠాయిలు పంచారు. అలాగే డైట్ కళాశాలలో చైర్మన్ దాడి రత్నాకర్ జెండా ఆవిష్కరణ చేశారు. రింగురోడ్డులోని డీవీఆర్ కార్యాలయం, ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో రత్నాకర్ జాతీయ జెండాను ఎగురవేశారు. రింగురోడ్డులోని వైసీపీ కార్యాలయంలో మాజీ ఎంపీ డాక్టర్ బీవీ సత్యవతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మలసాల రమణరావు, కార్పొరేటర్ మందపాటి సునీత, పార్టీ నాయకులు మందపాటి జానకిరామరాజు, అళ్ల నాగేశ్వరరావు, దిలీప్‌కుమార్, ఏవీ రత్నకుమారి పాల్గొన్నారు. జార్నిక్లబ్‌లో అధ్యక్షుడు బీఎస్ఎంకే జోగినాయుడు జాతీయజెండాను ఎగురవేశారు. ఎన్టీఆర్ మార్కెట్‌యార్డులో కార్మిక సంఘాల ప్రతినిధులు జాతీయజెండాను ఎగురవేసి మహాత్ముని విగ్రహానికి పూలమాల వేశారు. సీపీఎం కార్యాలయం వద్ద పార్టీ జిల్లా కార్యదర్శి కె. లోకనాథం జాతీయజెండాను ఎగురవేశారు.

జనసేన పార్టీ కార్యాలయంలో..

కొత్తూరు: స్వాతంత్ర సమరయోధుల పోరాట ఫలితమే నేటి స్వేచ్ఛా భారతమని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. అనకాపల్లి రింగురోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండేందుకు అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో సీనియర్ నాయకుడు ఏ.ఎస్.ఎన్.రాజు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, నేతలు పొన్నగంటి అప్పారావు, కర్రి రామకృష్ణ, నాగమణి, మారిశెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో అనకాపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు కొణతాల లక్ష్మీనారాయణ (పెదబాబు) జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలక వర్గం సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. సంపతిపురం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నంబారు నాగమణి, టీడీపీ సీనియర్ నాయకుడు నంబారు శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేశారు. వెంకుపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ రాపేటి నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అచ్చియ్యపేట ప్రాథమిక పాఠశాల వద్ద రాపేటి వెంకటేష్, బాదపు తాతారావు పతాకావిష్కరణ చేశారు. అనకాపల్లి రూరల్ పోలీసు స్టేషన్ ప్రాంగణంలో రూరల్ సీఐ ధనుంజయరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తేజేశ్వరరావు, ఏఎస్ఐ భాస్కరరావు తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కశింకోటలో..

స్థానిక డీపీఎస్ జడ్పీ హైస్కూల్‌లో ఇన్‌చార్జి హెచ్ఎం ఆచంట రవి పతాకావిష్కరణ చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన పిరమిడ్స్ చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. టెన్త్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వచ్చిన విద్యార్థులకు విశ్రాంత సాంఘిక ఉపాధ్యాయని సుందరికుమారి నగదు బహుమతులు అందజేశారు. స్థానిక పోలీసు స్టేషన్ ప్రాంగణంలో సీఐ వినోద్‌బాబు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు. అచ్చెర్ల గ్రామంలో నేతలు జాతీయ జెండాను ఎగురవేశారు.

ఎస్.రాయవరంలో..

స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ విభీషణరావు జెండా ఎగరవేశారు. పదవీ విమరణ పొందిన పెదగుమ్ములూరు గ్రామానికి చెందిన దాట్ల సీతారామరాజు, పరసవేది సుబ్బారావును టీడీపీ నేత నవీన్‌రాజు, సర్పంచ్ నాగలక్ష్మి సన్మానించారు. గుడివాడ పంచాయతీ వద్ద విశ్రాంతి ఆర్మీ డి. కొండలరావు, పంచాయతీ పారిశుధ్య సిబ్బందిని టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ఎన్. వెంకటరాజు, శ్రీపతిరాజు, సర్పంచ్ శ్రీనుబాబు సన్మానించారు. బంగారమ్మపాలెం ప్రాథమిక పాఠశాలలో జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి ఉమ్మడి సంజీవరావు ఆధ్వర్యంలో మహాత్మ గాంధీజీ, డెమోక్రసీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాలను ఆవిష్కరించారు.

మునగపాకలో..

స్థానిక టీడీపీ మండల కార్యాలయం వద్ద టీడీపీ మండల అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పొలమరశెట్టి నాగు, జి. గోవింద్, ఎం. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తుమ్మపాలలో..

స్వాతంత్ర ఫలాలను ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు కోరారు. 78వ స్వాతంత్ర దినోత్సవాల్లో భాగంగా గురువారం టీడీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబుతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులకు జోహోర్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడిని ఆర్థికంగా బలపడే విధంగా చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. అలాగే టీడీపీ నియోజకవర్గ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనకాపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, పలు కార్యాలయాల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఎగుర వేసి గౌరవ వందనాన్ని చేశారు. మామిడిపాలెం, దిబ్బపాలెం, మార్టూరు, కొండుపాలెం తదితర పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

పరవాడలో..

మండల వ్యాప్తంగా 78వ స్వాతంత్ర దినోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ పైలా వెంకటపద్మలక్ష్మి, పరవాడ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఎస్. అప్పలనాయుడు, డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ కేవీ సత్యనారాయణ, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ బాలసూర్యారావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ జీవీ నారాయణరావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో కీర్తిస్పందన,ఎంపీటీసీ సభ్యుడు పైలా శ్రీనివాసరావు, ఎంఈవో దివాకర్‌రావు, పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావు, ఉపసర్పంచ్ బండారు రామారావు, తదితరులు పాల్గొన్నారు. పరవాడ ఎస్సీ బాలికల వసతిగృహం వద్ద మ్యాట్రిన్ సుజాత జెండాను ఆవిష్కరించారు. తానాం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కన్నూరు దేవి జెండాను ఆవిష్కరించారు. ఈ.బోనంగి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ బొద్దపు శ్రీనివాసరావు జెండాను ఆవిష్కరించి పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. అలాగే విశాఖ ఫార్మాసిటీలోని రాంకీ కమర్షియల్ హబ్‌లో విశాఖ ఫార్మాసిటీ డీజీఎం గిరిధరభక్తి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాంకీ ప్రతినిధులు రాఘవరెడ్డి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రి ఎన్టీపీసీలో....

సింహాద్రి ఎన్టీపీసీలో 78వ స్వాతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సింహాద్రి సీజీఎం సంజయ్‌కుమార్ సిన్హా ముఖ్యఅతిథిగా జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన సీఐఎస్ఎఫ్ జవాన్లు నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పదో తరగతి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన పలువురు విద్యార్థులకు ప్రశంసా పత్రాలతోపాటు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. అలాగే విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.


అనకాపల్లి కోర్టు ఆవరణలో జెండాకు వందనం చేస్తున్న జిల్లా జడ్జి శ్రీవిద్య

కోటవురట్లలో..

కోటవురట్ల ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ సింగంపల్లి అప్పలనాయుడు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జానకమ్మ, కోటవురట్ల కస్తూర్బా విద్యాలయం వద్ద ప్రిన్సిపాల్ సరితదేవి, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ రమణయ్య, పాములవాక జడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం లక్ష్మీనారాయణ, స్థానిక నిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వద్ద హెచ్ఎం యేసుదాసు, కైలాసపట్నంలో టీడీపీ మండల అధ్యక్షుడు జానకి శ్రీనివాసరావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. స్థానిక ప్రభుత్వ హైసూల్ వద్ద ఇన్‌చార్జి హెచ్ఎం నారాయణరెడ్డి, జల్లూరు హైస్కూల్‌లో హెచ్ఎం శ్రీనివాస్‌మూర్తి జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో జడ్‌పీటీసీ సభ్యురాలు సిద్దాబత్తుల ఉమాదేవి, ఎంపీడీవో కాశీవిశ్వనాథం, ఎంఈవోలు రామారావు, జోషి, ఎంపీటీసీ సభ్యులు పి. సూర్యారావు, వంగలపూడి రాంబాబు, సర్పంచ్ అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట రూరల్‌లో..

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో, పాఠశాలల్లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. గుంటపల్లి, పెంటకోట, మాసాహెబ్‌పేట, సత్యవరం, శ్రీరాంపురం, వెంకటనగరం, మంగవరం, పెదరాంభద్రపురం, గోపాలపట్నంల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాల్లో గెడ్డం బుజ్జి, గెడ్డం కన్నబాబు, గెడ్డం సుజాత, చేపల నాగమణి, తాతాజీ, చిక్కాల సూర్యనారాయణ, గేదెల అప్పలరాజు, సఖిలేటి రాము, చోడిపల్లి శ్రీనివాసరావు, వంకా వెంకటరమణ, గారా కృష్ణప్రసాద్, పన్నీరు బాబ్జి, గెడ్డమూరి నీలవేణి, గెడ్డమూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. రాజానగరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో టెన్త్ పరీక్షలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు 5000, 2500 చొప్పున నగదును అందజేసినట్టు మాజీ సర్పంచ్ చోడిపల్లి శ్రీనువాసరావు తెలిపారు.

పాయకరావుపేటలో..

పాయకరావుపేట పట్టణంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ ఇసరపు పార్వతి, శాఖా గ్రంథాలయం వద్ద జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేశ్, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గారా ఉషశ్రీ, పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో సీఐ పి.అప్పలరాజు, శ్రీప్రకాష్ విద్యా సంస్థలో స్పెసెస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.రామకృష్ణారెడ్డి జెండా, స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పీసీసీ ప్రధాన కార్యదర్శి జగతా శ్రీనివాస్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈఓ ఎంఈఓ కేఎస్.గాంధీ, ఈవోపీఆర్డీ సీహెచ్.చంద్రశేఖర్, ఏఓ వర్మ, ఇన్‌చార్జి లైబ్రేరియన్ వామాల లక్ష్మణరావు, ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి వర్మ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీవీఎస్.భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు. అలాగు స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాల వద్ద హెచ్ఎం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో..

మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల వద్ద ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ పతాకావిష్కరణ చేశారు. పోలీస్ స్టేషన్ వద్ద సీఐ బుచ్చిరాజు, బీజేపీ కార్యాలయం వద్ద ఎలమంచిలి ఇన్‌చార్జి రాజాన సన్యాసినాయుడు, గ్రంథాలయం వద్ద గ్రంథాలయాధికారి కోటేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. అచ్యుతాపురం దివ్యాంగుల పాఠశాల, కొండకర్ల వద్ద ఇచ్ఛా ఫౌండేషన్ వద్ద, పూడిమడక పోగిరి కొండపై జాతీయ జెండాలను ఎగురవేశారు. అచ్యుతాపురంలో భవానీ విద్యానికేతన్ విద్యార్థుల దేశనాయకుల వేషధారణ, కైట్స్ కాలేజీ విద్యార్థుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

రాంబిల్లిలో..

మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పార్టీల కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం, కొత్తూరు హైస్కూల్, హరిపురం జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో వెంకటాచలం, నేతలు ధూళి రంగనాయకులు, వి.దినేష్‌బాబు, పప్పల నూకన్నదొర, జి.శ్రీనుబాబు, బైలపూడి రామదాసు తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ భాగ్యవతి, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ నరసింగరావు, బీజేపీ కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు కారే రాముడులు జాతీయ జండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో..

ఎలమంచిలి పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మునిసిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కోర్టు ప్రాంగణం వద్ద సీనియర్ సివిల్ జడ్జి పి. విజయ, తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు రాణి అమ్మాజీ, ఎంపీఎండీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ బోదెపు గోవింద్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్లు, ఎల్ఐసీ కార్యాలయం, అన్ని పాఠశాలల్లోనూ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మునిసిపల్ కమిషనర్ ప్రభాకర్‌రావు, న్యాయవాదులు, ప్రధానోపాధ్యాయులు, పార్టీల నేతలు పాల్గొన్నారు. ఎలమంచిలి టీడీపీ కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొలుకులూరి విజయ్‌బాబు, కొఠారు సాంబ, రాజాన సూర్యనాగేశ్వరరావు, రాజాన నారాయణమ్మ, రాజాన వెంకునాయుడు, ఇత్తంశెట్టి రాజు, బొద్దపు శ్రీను, కరణం రవి తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరంలో..

మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకట్, పోలీస్ స్టేషన్‌లో సీఐ పిన్నింటి రమణ, సబ్బవరం పంచాయతీలో సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, పీఏసీఎస్ కార్యాలయంలో అధ్యక్ష, ఉపాధ్యక్షులు కాపుశెట్టి శేషుబాబు, పల్ల కృష్ణ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. గురుకుల విద్యాలయంలో ప్రిన్సిపాల్ ఎన్ రామకృష్ణ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ సీతాలక్ష్మి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో రామ్మోహన్‌రావు, ఏవో బాబూరావు, వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్టీరామకాసు, వైస్ ఎంపీపీలు ఝాన్సీ లక్ష్మీరాణి, చొక్కాకుల గోవింద, బోకం రామునాయుడు, సురేశ్‌రాజ్, కార్యదర్శి మూర్తిబాబు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయ విశ్వ విద్యాలయంలో..

ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించినప్పుడే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందని స్థానిక దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్ సూర్యప్రకాశరావు పేర్కొన్నారు. గురువారం వర్సిటీలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని సరైన రీతిలో వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పలువురు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఎం చేతుల మీదుగా అంగన్‌వాడీ కార్యకర్తకు పురస్కారం

సబ్బవరం: మండలంలోని మలునాయుడపాలెం అంగన్‌వాడీ కేంద్రం-3 కార్యకర్త రావిపల్లి రమణమ్మకు అరుదైన గౌరవం దక్కింది. మహిళా, శిశు సంక్షేమ శాఖ నుంచి ఢిల్లీలో గురువారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఆమెకు సీడీపీవో లలితకుమారి, ఎంపీడీవో రామ్మోహన్‌రావు, డీటీ వెంకట్, సీఐ రమణ, జిల్లా వీఆర్వోల సంఘం అధ్యక్షుడు ఎస్టీ రామకాసు, స్థానిక సర్పంచ్ బోను దేముడమ్మ, ఎంపీటీసీ సభ్యుడు గొర్లి కనకరాజు, మాజీ ఎంపీపీ గండి దేముడు అభినందనలు తెలిపారు.


రాంబిల్లి: కొత్తూరు హైస్కూల్ వద్ద జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే విజయకుమార్, తదితరులు



ఎలమంచిలి టీడీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు


అనకాపల్లి టీడీపీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని గౌరవ వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద, తదితరులు

ఆర్యవైశ్య పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ

అనకాపల్లి టౌన్, ఆగస్టు 15 : స్థానిక కన్యకాపరమేశ్వరి అమ్మవారి ప్రతిష్ఠ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆర్యవైశ్య పేద విద్యార్థులకు గురువారం ఉపకార వేతనాలను జిల్లా రవాణా అధికారి గోపిశెట్టి మనోహర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అంతకు ముందు మనోహర్ వాసవీమాత అమ్మవారిని దర్శించుకున్నారు. నిర్వాహకులు ఆయన్ను సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు కోరుకొండ బుచ్చిరాజు, డాక్టర్ గ్రంధి శేషుకుమార్, బిళ్లపాటి కృష్ణకుమార్, కొరుపోలు జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పద్మవ్యూహం

... 5వ పేజీ తరువాయి

ప్రయాణికులను ఎక్కించుకుంటాయి. ఈ క్రమంలో పక్క నుంచి మరో వాహనం వెళ్లే అవకాశం లేక ట్రాఫిక్ నిలిచి పోతోంది. అబీద్ సెంటర్ నుంచి సరస్వతి జంక్షన్, కృష్ణా బజార్, పోలీస్ స్టేషన్ వరకు నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.

అసంపూర్తిగా మెయిన్ రోడ్డు విస్తరణ

గత ప్రభుత్వంలో అబీద్ సెంటర్ నుంచి పెదబొడ్డేపల్లి మదుం వరకు చేపట్టిన మెయిన్ రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. అబీద్ సెంటర్ నుంచి సబ్ కలెక్టర్ వరకు మాత్రమే రోడ్డు విస్తరణ జరిగింది. భవన యజమానులు భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం కోరుతూ హైకోర్టును ఆశ్రయించడంతో పనులు నిలిచిపోయాయి. అబీద్ సెంటర్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు రోడ్డు విశాలంగా ఉన్నప్పటికి ముందకు వెళ్లేటప్పటికి ట్రాఫిక్ పద్మవ్యూహంలో ఇరుక్కుపోవల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన చెందుతున్నారు.

సంక్షిప్తంగా..

ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

» దళిత నాయకుల డిమాండ్


నిరసన తెలియజేస్తున్న దళిత నాయకులు

పాయకరావుపేట, ఆగస్టు 15: ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పలువురు దళిత నాయకుడు డిమాండ్ చేశారు. ఏపీ మాల నాయకుల పిలుపు మేరకు గురువారం పట్టణంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఎస్సీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దళిత నాయకులు పెదపాటి మేఘరంజన్, నెలపర్తి అర్జున్ తదితరులు మాట్లాడుతూ మాలలకు వ్యతిరేకంగా ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వర్గీకరణ నిర్ణయం దళితుల మధ్య చిచ్చుపెట్టడమేనని ఆరోపించారు. అనంతరం దళిత నాయకులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్.పేర్రాజు, ఇంజరపు సూరిబాబు, కువల కుమార్, పల్లా ప్రసాద్, ముక్కుడుపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కన్నూరు జన్మదిన వేడుకలు


కన్నూరు వెంకటరమణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాజీఎమ్మెల్యే గండి బాబ్జి తదితరులు

పరవాడ, ఆగస్టు 15 : అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ జన్మదిన వేడుకలు స్వగ్రామం తానాంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ కూటమి శ్రేణుల సమక్షంలో కేకు కట్ చేసి పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ, మాజీ ఎంపీపీ పైలా జగన్నాథరావు, జనసేన మండల ఇన్‌చార్జి పంచకర్ల ప్రసాద్, తానాం సర్పంచ్ కన్నూరుదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు వియ్యపు చిన్న, కూటమి నాయకులు బొండా తాతారావు, బుగిడి రామగోవిందరావు, డీఎంఎల్ నాయుడు, వర్రి వసంతరావు, కూండ్రపు పరమేష్, రొంగలి నాగేష్, దాట్ల గణేష్‌రాజు తదితరులు పాల్గొని కన్నూరుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని జనసేన మండల ఇన్‌చార్జి పంచకర్ల ప్రసాద్ ప్రారంభించారు. లయన్స్ క్లబ్ పర్యవేక్షణలో రక్తాన్ని సేకరించారు. మొత్తం 42 మంది రక్తదానం చేశారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

అనకాపల్లి టౌన్, ఆగస్టు 15: ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్టు పట్టణ హెడ్‌కానిస్టేబుల్ గణేశ్వరరావు తెలిపారు. జీవీఎంసీ అనకాపల్లి జోన్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్న విజయరామరాజుపేట ఏఎంసీ కాలనీకి చెందిన బండి దుర్గారావు (27) కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతున్నారన్నారు. మందులు వాడినా తగ్గలేదన్నారు. దీంతో ఈనెల ఎనిమిదవ తేదీన కాలనీలో కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడన్నారు. కుటుంబసభ్యులు వెంటనే ఎన్టీఆర్ వైద్యాలయంలో ప్రథమ చికిత్స అనంతరం విశాఖ కేజీహెచ్‌కు తరలించారన్నారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందినట్టు దుర్గారావు అక్క మోదకొండమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బెల్టుషాపులపై దాడులు

మునగపాక(తుమ్మపాల), ఆగస్టు 15 : మండలంలోని మూలపేట, రాజుపేట, పెదయాదగిరిపాలెం గ్రామాల్లో మునగపాక పోలీస్ సిబ్బంది బెల్టుషాపులపై గురువారం దాడులు నిర్వహించారు. ఈ మేరకు ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి 124 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

అనకాపల్లి టౌన్, ఆగస్టు 15: పట్టణానికి ఆనుకొని ఉన్న కేబీ రోడ్డులోని రామాపురం కాలనీ వద్ద గురువారం తెల్లవారుజామున పెను ప్రమాదం తప్పింది. ఎదురెదురుగా రెండు లారీలు ఢీకొనడంతో లారీల ముందుభాగాలు నుజ్జునుజ్జు అయ్యాయి. ఈ సంఘటనలో డ్రైవర్లు పి. రాము, వి.అరుణ్ గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు. ప్రమాదం కారణంగా నిలిచిన ట్రాఫిక్‌ను పోలీసులు క్రమబద్ధీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

జిల్లా టూరిజం కౌన్సిల్ సభ్యుడుగా శ్రీనివాస్

అనకాపల్లి టౌన్, ఆగస్టు 15 : జిల్లా టూరిజం కౌన్సిల్ సభ్యునిగా అనకాపల్లికి చెందిన కళ్యాణి అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ అధినేత ఇంద్రగంటి లక్ష్మీశ్రీనివాస్ నియమితులయ్యారు. గురువారం ఈ సందర్భంగా టీడీపీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షుడు దాడి రత్నాకర్ తన కార్యాలయంలో శ్రీనివాస్‌ను సత్కరించి అభినందించారు.


శ్రీనివాస్‌ను సత్కరించిన రత్నాకర్

దివ్యాంగుల బైక్ ర్యాలీ


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దివ్యాంగులు

అనకాపల్లి టౌన్, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా గురువారం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పాత్రపల్లి వీరుయాదవ్ ఆధ్వర్యంలో దివ్యాంగులు త్రివర్ణ పతాకాలతో, త్రివర్ణ దుస్తులతో ద్విచక్ర మోటార్‌స్కూటీలపై పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ మార్కెట్ యార్డు నుంచి పట్టణంలోని వివిధ రహదారుల మీదుగా ర్యాలీ నిర్వహించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు మొల్లి చంద్రశేఖర్, దిలీప్, అప్పికొండ శివ, కుమార్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం
నియోజకవర్గం

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు


అటవీ శాఖ కార్యాలయం వద్ద జెండా ఎగుర వేస్తున్న డీఎఫ్‌వో అబ్దుల్ రాహుఫ్

కృష్ణాదేవిపేట, ఆగస్టు 15 : ఏఎల్‌పురం, నాగాపురం, పాతకృష్ణాదేవిపేట, చోద్యం, లింగంపేట, విప్పలపాలెం, కొంగశింగి తదితర గ్రామాల్లో ప్రభుత్వం, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ, పంచాయతీ తదితర కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగరవేసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఆటలపోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమాల్లో శిక్షణా డీఎఫ్‌వో అబ్దుల్ రాహుఫ్ , అటవీ రేంజ్ అధికారి వెంకటరావు, సెక్షన్ అధికారి లక్ష్మణ్ కళాశాల కళాశాల పిన్సిపాళ్ళు శ్రీహరి, రుత్తల గంగరాజు, పీహెచ్‌సీ వైద్యాధికారులు హరిప్రవీణ్, గాయత్రి, సర్పంచులు లోచల సుజాత, అదనపురెడ్డి గోపాలకృష్ణ, రఘురామ్, కార్యదర్శులు శ్రీనివాస్, కిరణ్మయి, రమణ, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాతవరం : మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ లక్ష్మణమూర్తి జాతీయజెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనువాసు నాయుడు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రామారావు, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ చంద్రమౌళి జెండాను ఎగురవేశారు. అలాగే ఎంఈవో-2 కామిరెడ్డి వరహాలబాబు ఆధ్వర్యంలో విద్యార్థులు వంద అడుగుల జాతీయజెండాను స్థానిక బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ఊరేగించారు. అలాగే చమ్మచింత శ్రేయోభిలాషి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో ఏవో పార్థసారథి, ఈవోపీఆర్డీ మూర్తి తదితరులు పాల్గొన్నారు.


వంద అడుగుల జెండాతో విద్యార్థులు

త్రివర్ణ శోభితం.. మిన్నంటిన స్వాతంత్ర్య సంబరం

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం నర్సీపట్నం మండలంలో పలు చోట్ల పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలను మనకు అందించిన మహనీయులను మరువకూడదని, వారు చూపిన బాటలో నడవాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థల వద్ద స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.


సబ్ కలెక్టర్ కార్యాలయం ఆర్డీవో జయరాం


జెండా ఎగుర వేస్తున్న జిల్లా అటవీ అధికారి జగన్నాథ్ సింగ్


కోర్టు సముదాయం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న జస్టిస్ షియాజ్‌ఖాన్

నర్సీపట్నం, ఆగస్టు 15 : ఎంతో మంది మహనీయుల త్యాగఫలమైన స్వాతంత్ర్యాన్ని మనం అనుభవిస్తున్నామని, ఈ దేశాన్ని ప్రగతిపథంలో నడిపి భావితరాలకు అందించాల్సిన గురుతర బాధ్యత మనపై ఉందని ఆర్డీవో జయరాం పేర్కొన్నారు. అప్పుడే ఆ త్యాగధనుల కృషి ఫలించినట్టు అవుతుందన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో హెచ్‌వీ జయరాం జాతీయ జెండా ఎగరవేసి పిల్లలకు మిఠాయిలు పంచారు. ఏవో సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా అటవీశాఖ కార్యాలయం వద్ద డీఎఫ్‌వో ఆర్.జగన్నాథ్‌సింగ్ పతాకాన్ని ఆవిష్కరించారు. రేంజ్ అధికారి లక్ష్మీ నర్సు, సిబ్బంది పాల్గొన్నారు. కోర్టు సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి పి.షియాజ్‌ఖాన్ జాతీయ జెండాని ఆవిష్కరించారు. మునిసిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి జెండా వందనం చేశారు. కమిషనర్ పూడి రవి బాబు, కౌన్సిలర్లు సిబ్బంది పాల్గొన్నారు. అగ్నిమాపక కేంద్రంలో ఫైల్ ఆఫీసర్ అప్పలస్వామి, పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో రూరల్ సీఐ హరి జెండా ఎగురవేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల ఉపాధ్యక్షులు కూండ్రపు తాతబాబు, ఇన్నం రత్నం పతాకావిష్కరణ కావించారు. జెడ్పీటీసీ సుకల రమణమ్మ, ఎంపీడీవో జాన్ లింకన్, సిబ్బంది పాల్గొన్నారు. శాఖాగ్రంథాలయంలో అధికారిని దమయంతి ఆధ్వర్యంలో ఎంఈవో నాగేంద్ర జెండా ఎగరవేసి విద్యార్థులకు స్వీట్లు పంచారు. వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మిని స్టేడియంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. క్లబ్ కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఎంపీ రంగారావు, కుప్పిలిస్వామి తదితరులు పాల్గొన్నారు. ఏబీఎం విద్యాసంస్థలు, శ్రీవిద్య కళాశాల, ఎంఎల్ఏఎస్ డిగ్రీ కళాశాల, రిషి విద్యా సంస్థలు, ప్రగతి జూనియర్ కళాశాల, వివేకానంద డిగ్రీ కళాశాలలో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

మాకవరపాలెం : తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ప్రసాదరావు, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ రామకృష్ణారావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో చంద్రరావు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే అవంతి కళాశాలలో కాలేజీ ప్రిన్సిపాల్ మోహన్‌రావు, ఇమ్మాన్యుయేల్ కళాశాలలో ఆ సంస్థ అధినేత జీవన్‌రాయ్ జెండాను ఎగురవేశారు. అలాగే మాకవరపాలెం పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులను సర్పంచ్ అల్లంపల్లి శిరీష, ఉప సర్పంచ్ లాలం రాము, మాజీ జడ్పీటీసీ రుత్తల శేషుకుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో బాలదొర పాల్గొన్నారు. తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో పుస్తకాలు, వాటర్ బాటిల్స్‌ను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కె.రాము, ఉపాధ్యాయులు, పెద్దలు పాల్గొన్నారు.


మాకవరపాలెం రెవెన్యూ కార్యాలయం వద్ద జెండా ఎగుర వేస్తున్న తహసీల్దార్ ప్రసాదరావు

గొలుగొండలో పతాకావిష్కరణలు


పోలీసుస్టేషన్ వద్ద స్వాతంత్ర్య వేడుకలు

గొలుగొండ, ఆగస్టు 15 : గొలుగొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జ్ తహసీల్దార్ భరత్‌కుమార్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ కృష్ణారావు, గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఎస్ఈబీ కార్యాలయంలో ఎస్ఈబీ ఎస్‌ఐ రహిమాన్ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమాలు డీటీ బాలరాజుదొర, ఆర్‌ఐ నాగరాజు, వీఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ టాపర్లకు నగదు ప్రోత్సాహకాలు


టాపర్ రోహితకు ప్రోత్సాహకాలు అందిస్తున్న పోతురాజు

నాతవరం, ఆగస్టు 15 :పదో తరగతిలో మండల టాపర్‌గా నిలిచిన గొంప రోహితకు రాష్ట్ర పామాయిల్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వెయ్యి రూపాయలు నగదు, అంకంరెడ్డి పార్వతమ్మ నూకరాజునాయుడు ట్రస్టు వారు రూ.ఆరు వేలు పీల్డు అంద జేశారు. అలాగే టెన్త్‌లో ప్రతిభ కనబరిచిన యామిని, యశ్వంత్, అపిరెడ్డి జస్మితకు నాలుగు వేల రూపాయలు నగదు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నాతవరం పంచాయతీ వారు పారిశుధ్య కార్మికులకు కొత్త దుస్తులు అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె.రాంబాబు, జడ్పీటీసీ అప్పలనర్స సర్పంచ్ గొలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు పంచాయతీ కార్యదర్శి శ్రీనువాసు, మాజీ మున్సబ్ అంకంరెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు.

కాశీలో తప్పిపోయిన మహిళ.. స్పీకర్ అయ్యన్న చొరవతో ఇంటికి

నర్సీపట్నం, ఆగస్టు 15 : కాశీకి వెళ్లిన ఓ మహిళ తప్పిపోగా, స్పీకర్ అయ్యన్న పాత్రుడి చొరవతో ఆమె ఇంటికి చేరింది. వివరాలిలా ఉన్నాయి. గొలుగొండకి చెందిన పండా కృష్ణవేణి (47) కుటుంబ సభ్యులతో కలిసి కాశీ వెళ్లింది. గత నెల 29 న వారణాసి రైల్వే స్టేషన్‌లో విశాఖపట్నం ట్రైన్ ఎక్కే క్రమంలో కుటుంబ సభ్యుల నుంచి విడి పోయింది. ఈ విషయం గొలుగొండ మండలం టీడీపీ నాయకుడు నానిబాబు ద్వారా అయ్యన్నపాత్రుడికి తెలిసింది. ఆయన వెంటనే స్పందించి సీఎం చంద్రబాబు సెక్రటరీకి వివరాలు అందించారు. దీంతో యూపీ పోలీసులతో ఏపీ సీఎంవో అధికారులు మాట్లాడారు. దీంతో కృష్ణవేణి మహారాష్ట్ర రైలు ఎక్కినట్టు గుర్తించారు. కృష్ణవేణి ఫొటో సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో ఒక మహిళ పోలీస్ ఆమెను గుర్తించి విశాఖపట్నం ట్రైన్ ఎక్కించారు. దీంతో కృష్ణవేణి విశాఖ చేరగలిగారు.

ప్లాస్టిక్‌తో పెను ప్రమాదం : మునిసిపల్ కమిషనర్


ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

నర్సీపట్నం, ఆగస్టు 15 : ప్లాస్టిక్ భూతంసమస్త భూ మండలాన్ని కబలించేస్తుందని మునిసిపల్ కమిషనర్ పూడి రవిబాబు అన్నారు. గురువారం బలిఘట్టంలోని సంస్కృతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బీసీ కాలనీ వినాయకుడు గుడి వద్ద పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలు తెలియజేస్తూ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారం ఉంటేనే ప్లాస్టిక్ నిషేధం సాధ్య పడుతుందన్నారు. డాక్టర్ లాలం చందనశ్రీ మాట్లాడుతూ మానవ శరీరంలోకి ప్లాస్టిక్ రసాయనాలు చేరడం వల్ల క్యాన్సర్, జీర్ణకోశ వ్యాధుల ప్రమాదం ఉందన్నారు. పాలిథిన్ సంచులు, ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణం, మానవాళికి కలిగే నష్టాలు తెలియజేస్తూ విద్యార్థులు స్కిట్స్, నృత్య ప్రదర్శన ద్వారా తెలియజేయడం పలువుర్ని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సంస్కృతి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు గవిరెడ్డి వెంకటరమణ, భీమిరెడ్డి సన్యాసినాయుడు, వాకర్స్ క్లబ్ ప్రతినిధులు కె.సత్యనారాయణ, అల్లు అప్పారావు, ఫెండ్లీ క్లబ్ ప్రతినిధి శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ ప్రతినిధి రాయుడు, వాసవి క్లబ్ ప్రతినిధి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

142 మంది రక్తదానం

నర్సీపట్నం, ఆగస్టు 15 : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వాసవీ కల్యాణ మండపంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. గురువారం 142 మంది దాతలు ముందుకు వచ్చి రక్తం ఇచ్చారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రతినిధులు దాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు పద్మనాభుని కొండలరాయుడు, పెనుకొండ రమేశ్, సుతాపల్లి శ్రావణ్, జేపీ రాజ్‌కుమార్, సూర్యారావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పద్మవ్యూహం

... 5వ పేజీ తరువాయి

ప్రయాణికులను ఎక్కించుకుంటాయి. ఈ క్రమంలో పక్క నుంచి మరో వాహనం వెళ్లే అవకాశం లేక ట్రాఫిక్ నిలిచి పోతోంది. అబీద్ సెంటర్ నుంచి సరస్వతి జంక్షన్, కృష్ణా బజార్, పోలీస్ స్టేషన్ వరకు నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.

అసంపూర్తిగా మెయిన్ రోడ్డు విస్తరణ

గత ప్రభుత్వంలో అబీద్ సెంటర్ నుంచి పెదబొడ్డేపల్లి మదుం వరకు చేపట్టిన మెయిన్ రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. అబీద్ సెంటర్ నుంచి సబ్ కలెక్టర్ వరకు మాత్రమే రోడ్డు విస్తరణ జరిగింది. భవన యజమానులు భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం కోరుతూ హైకోర్టును ఆశ్రయించడంతో పనులు నిలిచిపోయాయి. అబీద్ సెంటర్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు రోడ్డు విశాలంగా ఉన్నప్పటికి ముందకు వెళ్లేటప్పటికి ట్రాఫిక్ పద్మవ్యూహంలో ఇరుక్కుపోవల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన చెందుతున్నారు.

చోడవరం
నియోజకవర్గం


వడ్డాదిలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ నాగేశ్వరిదేవి


జెండా ఆవిష్కరణలో పాల్గొన్న కె.కోటపాడు ఎంపీపీ జగన్మోహన్, తదితరులు


చీడికాడ : శిరిజాంలో పారిశుధ్య కార్మికులకు సన్మానం


రోలుగుంటలో జెండా ఆవిష్కరణ చేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు


కోర్టు ఆవరణలో జెండా ఎగరవేస్తున్న అదనపు జిల్లా జడ్జి రత్నకుమార్


జాతీయ పతకాన్ని ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే బండారు


దేవరాపల్లిలో తెనుగుపూడి గురుకుల విద్యార్థుల విన్యాసాలు

వాడవాడలా జెండా పండగ

చోడవరం, ఆగస్టు 15 : చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లోనూ జాతీయ పతాకం ఎగిరింది. వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవం సంబరాలు ఆనందోత్సాహాల నడుమ సాగాయి. ఎమ్మెల్యే రాజు చోడవరం పంచాయతీ కార్యాలయం, తహసీల్దార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెదబాబు, జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యరాజు, జనసేన నాయకుడు సిరిపురపు రమేష్, టీడీపీ నాయకుడు సేనాపతి శ్రీనివాసరావు, ఎంపీటీసీ నాయుడు పాల్గొన్నారు. జనసేన కార్యాలయం వద్ద ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎస్ ఎన్ రాజు, వైసీపీ కార్యాలయం వద్ద ప్రభుత్వ మాజీ విప్ ధర్మశ్రీ, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎండీవో రమామణి, ఎంపీపీ, పోలీస్, ఈపీడీసీఎల్, ప్రభుత్వ డిగ్రీకళాశాల, జూనియర్ కళాశాల, అటవీశాఖ, హార్టింజి అతిథి గృహం, సహాయ కార్మిక శాఖ, సబ్‌ట్రెజరీ, రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద నిర్వహించిన వేడుకల్లో ఆయా శాఖల అధికారులు పతాకావిష్కరణ చేశారు. ఈపీడీసీఎల్ కార్యాలయంలో ఏడీ గౌరీవర ప్రసాద్, గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో ఎండీ సన్యాసినాయుడు జెండా ఎగురవేశారు. గోవాడ మండల పరిషత్ స్కూల్‌లో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఏడువాక సత్యారావు జెండా ఎగురవేశారు. కోర్టులో నిర్వహించిన వేడుకల్లో 9వ అదనపు జిల్లా జడ్జి రత్నకుమార్ జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సూర్యకళ, ఏపీపీ వేసలపు వెంకటరావు పాల్గొన్నారు. పట్టణంలోని ఏడమ్స్ స్కూల్ విద్యార్థులు దేశభక్తి గీతాలతో నిర్వహించిన ఫ్లాష్‌మాబ్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ బద్రిమహంతి ఫల్గుణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, వడ్డాది జూనియర్ కళాశాలలో అన్నపూర్ణ, హైస్కూల్‌లో హెచ్‌ఎం వెంకట్రావు, వడ్డాది పంచాయతీ కార్యాలయం వద్ద కోరుకొండ కామలక్ష్మి జాతీయ జెండాను ఆవి ష్కరించారు. సీతయ్యపేట హైస్కూల్లో విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు, వడ్డాది హైస్కూల్ విద్యార్థుల వేషాధారణలు అలరించాయి. వడ్డాది హైస్కూల్లో పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు 1991-92 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, సీతయ్యపేటలో పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి జడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, దొండా నరేష్, దాడి సూర్యనాగేశ్వరరావు, దొండా నారాయణమూర్తి, డొంకిన అప్పలనాయుడు, ఎంవీవీ సత్యనారాయణ, కోరుకొండ రవికుమార్, మరిసా నాని, గోపిశెట్టి శ్రీనివాసరావు, సత్తిబాబు పాల్గొన్నారు.

రోలుగుంట : ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వరహాలు, పోలీసు స్టేషన్‌లో ఎస్సై సురేష్, కేజీబీవీలో ఎస్ఓ తులసీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కొవ్వూరు వృద్ధాశ్రమంలో కార్యదర్శి రాజారావు ఆధ్వర్యంలో, కుసర్లపూడిలో సర్పంచ్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో, వెలంకాయలపాలెంలో ఉప సర్పంచ్ బంటు చిరంజీవి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.


చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే రాజు

కె.కోటపాడు : ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ బంగారు వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కార్యాలయం వద్ద రమేష్‌బాబు, పోలీస్ స్టేషన్, అయ్యన్న పాఠశాల వద్ద సీఐ స్వామినాయుడు జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే పాఠశాలల వద్ద హెచ్‌ఎంలె జెండాను ఎగురవేశారు.

చీడికాడ : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కురచా జయమ్మ, తహసీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దార్ పొట్నూరి రమేష్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ నారాయణరావు, శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జోగేశ్వరి జాతీయ జెండాలను ఎగురవేశారు. శిరిజాం, మంచాలతో పాటు అన్ని పంచాయతీల్లో సర్పంచులు పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు.

దేవరాపల్లి : మండలంలో తెనుగుపూడి అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థుల విన్యాసాలు అబ్బురపరిచాయి. అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో జాతీయ జెండాను ఎగుర వేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద లక్ష్మి, ఎంపీడీఓ కార్యాలయంలో అప్పలరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మాడుగుల/మాడుగుల రూరల్ : మాడుగులలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు తహసీల్దార్ కార్యాలయం, సీహెచ్‌సీ, జూనియర్ కళాశాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఘాటీ రోడ్ జంక్షన్‌లో ఉన్న జనసేన కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాయపురెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

ఘనంగా సరస్వతీ హోమం


ధ్యాన మందిరంలో నిర్వహిస్తున్న సరస్వతీ హోమం

బుచ్చెయ్యపేట, ఆగస్టు 15 : మల్లాం ధ్యాన మందిరంలో అక్షరాభిషేకం, సరస్వతీ హోమం గురువారం ఘనంగా నిర్వహించారు. సింహాచలం దేవాలయం ఏఈఓ ఆనందకుమార్ నిర్వహణలో పండితులు సరస్వతీ హోమం జరిపారు. పిల్లలు పరిపూర్ణ జ్ఞానవంతులుగా, ఆరోగ్యవంతులుగా వర్ధిల్లాలని వేద పండితులు ఆశీర్వదించారు. అనంతరం వారికి పలకలు పంపిణీ చేసి, అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : ఏడీఈ


మొక్క నాటుతున్న ఏడీఈ గౌరీవరప్రసాద్

చోడవరం, ఆగస్టు 15 : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు గురువారం స్థానిక ఈపీడీసీఎల్ కార్యాలయంలో అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ శాఖ ఏడీఈ గౌరీవర ప్రసాద్ మాట్లా డుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ఈ విషయమై యువత, విద్యార్థులు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు.

మాడుగుల
నియోజకవర్గం


అరటి ఆకులతో గిరిజనుల అర్ధ నగ్న ప్రదర్శన

అరటి ఆకులతో ఆదివాసీ గిరిజనుల అర్ధనగ్న ప్రదర్శన

మాడుగుల. ఆగస్టు 15 : స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు పూర్తయినా ఆదివాసీ గిరిజనుల బతుకుల్లో మార్పు లేదని గిరిజన సంఘం నాన్ షెడ్యూల్డ్ ఏరియా జిల్లా కార్యదర్శి ఇరట నరసింహమూర్తి అన్నారు. తాటిపర్తి పంచాయతీ శివారు అజయ్‌పురం గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం అరటి ఆకులు కట్టుకొని, అడ్డాకుల టోపీలతో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అజయ్‌పురంలో నివశిస్తున్న గిరిజనులకు ఏళ్ల తరబడి తాగునీరు, వైద్యం వంటి మౌలిక సదుపాయాలు లేవని చెప్పారు. రహదారి లేక ఇప్పటికీ వైద్య సేవల కోసం అత్యవసర సమయాల్లో డోలీ మోత సహాయంతో పట్టణ ప్రాంతాలకు తరలించే పరిస్థితి ఉందన్నారు. గిరిజనుల జీవితాలు మెరుగుపడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కార్లి భవాని, గిరిజనులు కేశవరావు, మధ్యరాజు, పోతురాజు, రాజులమ్మ పాల్గొన్నారు.

110 మంది రక్తదానం


రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

మాడుగుల, ఆగస్టు 15 : యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి పిలుపునిచ్చారు. స్థానిక దేవీ ఆడిటోరియంలో భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాఖపట్నం ఛత్రపతి శివాజీ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త దానం చేయడమంటే ఓ ప్రాణాన్ని నిలబెట్టడమేనని చెప్పారు. రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్న ట్రస్టు సభ్యులను అభినందించారు. అనంతరం బ్లడ్ బ్యాంక్ సిబ్బంది 110 మంది దాతల నుంచి రక్తం సేకరించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు రంజిత్, కాశీబాబు, ఈశ్వరరావు, పుప్పాల రమేష్, డిల్లీ నానాజీ, సూర్యనారాయణరాజు, మాజీ వీసీ ముర్రు ముత్యాలనాయుడు, బీజేపీ నాయకురాలు సంతోషి సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

జనసేన నాయకుడు అంజిబాబుకు సన్మానం



కె.కోటపాడు, ఆగస్టు 15 : మండలంలో జనసేన పార్టీ సభ్యత్వాల నమోదు ఎక్కువగా చేసిన మండల పార్టీ జనరల్ సెక్రటరీ అంజిబాబును మాడుగుల జనసేన పార్టీ కార్యాలయంలో నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాయపురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.